

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 191 పేజీలు - 08 వెల - 05/- బుధవారం 08-07-2026


వైద్యులకు నంద్యాల లయన్స్ క్లబ్ పురస్కారాలు.



# కొత్తగా ల్యాండ్ పూలింగ్ జరిగే

భూములు ఇవ్వని వారి నుంచి భూ సేకరణకు చర్యలు

## గ్రామాల రైతులకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

- కొత్తగా భూసమీకరణ పరిధిలోకి వచ్చిన రైతులకు రుణమాఫీ
- పదేళ్లపాటు ఏటా రూ.40 వేల కౌలు చెల్లింపునకు ఆమోదం
- అమరావతిలో 25 అంతర్జాతీయ పాఠశాలల ఏర్పాటుకు సీఎం ఆదేశం
- దేవాదాయ భూములకు రూ.159 కోట్లు చెల్లించాలని నిర్ణయం

రాజధాని అమరావతి నిర్మాణంలో భూసమీకరణ రెండో దశలో కొత్తగా ల్యాండ్ పూలింగ్ జరిగే గ్రామాల్లోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు అందించింది. భూసమీకరణ కింద భూములు ఇచ్చే ఆయా రైతులు ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేసేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) ఆమోదం తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు



## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా..



● ఈ వారం ఆస్ట్రేలియాలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ ● మెల్‌బోర్న్‌లో జరగనున్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు ● ఈవెంట్‌కు 30,000 మంది వస్తారని అంచనా వేస్తున్న అధికారులు ● భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు విలువలపై ఆధారపడ్డవని చెప్పిన హైకమిషనర్ ● క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారంపై దృష్టి సారించిన ఇరు దేశాలు

మిగతాది 2లో

# పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్

- ప్రజాప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట
- అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణే లక్ష్యం : బాలామృతం ప్లాంట్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



నాచారం : పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్ అని, పిల్లల ఆరోగ్యం, వారికి పోషకాహారం, మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ నియోజకవర్గం నాచారంలో ఉన్న తెలంగాణ ఫుడ్స్‌లో 21 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన నూతన 'బాలామృతం' ఉత్పత్తి కేంద్రాన్ని మంగళవారం సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. గర్భిణులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆనాడు ఇందిరాగాంధీ మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభించిన బాలామృతం పథకం అంచెలంచెలుగా పరిశ్రమగా ఎదిగి పొరుగు రాష్ట్రాలకు కూడా సరఫరా చేసే స్థాయికి చేరుకుందని చెప్పారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీ నుంచి మంత్రి సీతక్క వరకు ఎంతో మంది మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని, మహిళలను కేవలం గృహ నిర్వహణకే పరిమితం చేయకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో భాగస్వాములను చేస్తామని అన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా

మిగతా 2లో

## పాతబస్తీలో ఎస్ఐఆర్..

## ఈసీకి బీజేపీ ఫిర్యాదు




2

● హైదరాబాద్ పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం ● ఇంటింటి సర్వే జరపకుండా మజ్లిస్ శిబిరాల్లో ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపణ ● బీఎల్‌ఓలు నిబంధనలు పాటించడం లేదని ఈసీకి ఫిర్యాదు ● తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డికి

# ఏపీకి పెట్టుబడుల వేట..

## కొరియాలో లోకేశ్ వరుస సమావేశాలు

క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఏపీని అగ్రగామిగా నిలపడమే ధ్యేయమన్న లోకేశ్

● దక్షిణ కొరియా పర్యటనలో మంత్రి నారా లోకేశ్ బిజీ బిజీ ● ఎల్జీ, శాంసంగ్, హ్యుందాయ్ మోబిస్ వంటి దిగ్గజ సంస్థలతో భేటీ ● కాకినాడ, విశాఖలో యూనిట్లు, ఈవీ సెమీకండక్టర్ హబ్ ఏర్పాటుకు విజ్ఞప్తి ● ఏపీని ఏఐ-కంప్యూట్ హబ్?గా మార్చాలని శాంసంగ్‌కు ప్రతిపాదన

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు.

మిగతాది 2లో





2

## భోగాపురం విమానాశ్రయం సిద్ధం..

# త్వరలో ప్రారంభం

● భోగాపురం విమానాశ్రయాన్ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు ● అన్ని పనులు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి ● మోదీ సమయం ఖరారు చేస్తే ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడి

## పార్టీ పేరు వివాదం..

### ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత

● తన కొత్త పార్టీ పేరు వివాదంపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత ● 'టీఆర్ఎస్' పేరుపై అభ్యంతరం వ్యక్తం చేసిన ఎన్నికల సంఘం ● ముందుగా ఈసీకి వివరణ ఇవ్వాలని కవితకు సూచించిన ఉన్నత న్యాయస్థానం ● బీఆర్ఎస్ పాత పేరును పోలి ఉండటమే వివాదానికి ప్రధాన కారణం



2

కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ పేరు నమోదుకు సంబంధించి నెలకొన్న వివాదంపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తాను ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పేరుకు అనుమతినిచ్చేలా కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఈసీ) ఆదేశించాలని కోరుతూ ఆమె పిటిషన్ దాఖలు చేశారు.

## ఏపీలో హస్తకళల పర్యాటకం..

# పవన్ కల్యాణ్ కీలక ప్రకటన

- టెంపుల్ టూరిజం తరహాలో హస్తకళల పర్యాటకం అభివృద్ధి
- ఉప్పాడ చీరలు, అరటి నార వస్తువులు కొనుగోలు చేసిన పవన్
- గోదావరి పుష్కరాల్లో తోలుబొమ్మలాట ప్రదర్శనలకు ప్రత్యేక ఏర్పాట్లు



ఆంధ్రప్రదేశ్‌లో ఆధ్యాత్మిక, పర్యావరణ పర్యాటకం తరహాలోనే 'హస్తకళల పర్యాటకాన్ని' కూడా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. మంగళవారం విజయవాడలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ (లేపాక్షి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఆంధ్రప్రదేశ్ హస్తకళల ఉత్సవం 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్న కళాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కళాకారుల జీవన విధానం, వారు ఎదుర్కొంటున్న సవాళ్లను ప్రపంచానికి చాటిచెప్పేలా ప్రత్యేక డాక్యుమెంటరీలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. క్లస్టర్ల వారీగా ఉమ్మడి సౌకర్య కేంద్రాలను (కామన్ ఫెసిలిటీ సెంటర్లు) ఏర్పాటు చేస్తామని, చేతివృత్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే,

మిగతా 2లో

## తెలంగాణలో రైతుల భూములపై భారీ

# కుట్ర జరుగుతోంది

: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- రైతుల భూ హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న ప్రవీణ్ కుమార్
- కాళేశ్వరంలో నీళ్లు ఉన్నా పొలాలకు అందకుండా చేస్తున్నారని మండిపాటు
- భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపణ

2




తెలంగాణలో రైతులు, భూమి యజమానుల ఆస్తులపై భారీ కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా, భూమి హక్కుల పరంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. ఒకవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళు ్లన్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేయకుండా రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని...

## హైదరాబాద్ వాసులకు

# శుభవార్త..

- హైదరాబాద్ నుంచి దక్షిణ భారత పుణ్యక్షేత్రాలకు కొత్త రైలు
- చెర్లపల్లి-తిరుచ్చి మధ్య వారానికి ఒకసారి ప్రత్యేక సర్వీస్
- తిరుపతి, అరుణాచలం, శ్రీరంగం క్షేత్రాలకు నేరుగా ప్రయాణం
- ప్రతి మంగళవారం చెర్లపల్లి నుంచి బయలుదేరనున్న రైలు

2



దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, అరుణాచలం (తిరువణ్ణామలై), శ్రీరంగం సందర్శించాలనుకునే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త

# భోగాపురం విమానాశ్రయం సిద్ధం.. త్వరలో ప్రారంభం

ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి చరిత్రకు అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం



నాంది పలుకుతూ భోగాపురం పూర్తి స్థాయికి చేరుకుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు విమానాశ్రయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో జీఎంఆర్ సంస్థ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎయిరోడ్రోమ్ లైసెన్స్ వచ్చేసిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సమయం ఖరారు చేస్తే వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన టెర్మినల్ భవనం సంవత్సరానికి ఏకంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, కళలు ఉట్టిపడేలా డిజైన్ చేయడంతో ఇది దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రారంభం అయిన వారం లోపు విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలను భోగాపురానికి మార్చి పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు.

## హైదరాబాద్ వాసులకు శుభవార్త..

# తిరుపతి, అరుణాచలం, శ్రీరంగానికి నేరుగా రైలు!

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుపతి, అరుణాచలం (తిరువణ్ణామలై), శ్రీరంగం సందర్శించాలనుకునే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. హైదరాబాద్‌లోని చెర్లపల్లి నుంచి తిరుచ్చి (తిరుచిరాపల్లి) వరకు నూతన వీక్లీ ప్రత్యేక రైలు సేవలను మంగళవారం నుంచి ప్రారంభించింది. ఈ రైలు సౌకర్యంతో భక్తులు ఒకే ప్రయాణంలో ఈ మూడు ముఖ్యమైన క్షేత్రాలను ఎంతో సులభంగా సందర్శించుకోవచ్చు. రైలు నంబర్ 17077 ప్రతి మంగళవారం సాయంత్రం 5:20 గంటలకు చెర్లపల్లిలో బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 8:50 గంటలకు తిరుపతికి, మధ్యాహ్నం 1:20 గంటలకు తిరువణ్ణామలైకి, సాయంత్రం 4:30 గంటలకు శ్రీరంగానికి చేరుకుంటుంది. అనంతరం సాయంత్రం 6:45 గంటలకు తిరుచిరాపల్లికి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, రైలు నంబర్ 17078 ప్రతి బుధవారం రాత్రి 9:30 గంటలకు తిరుచ్చిలో బయలుదేరి, మరుసటి రోజు రాత్రి 10:20 గంటలకు చెర్లపల్లికి చేరుకుంటుంది. హైదరాబాద్ నుంచి తిరుపతికి ఇప్పటికే సుమారు 20 రైళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, అరుణాచలానికి నేరుగా రైలు సౌకర్యం కల్పించాలని భక్తులు చాలాకాలంగా కోరుతున్నారు. ఈ కొత్త సర్వీసు ప్రారంభంతో వారి చిరకాల కోరిక నెరవేరినట్లయింది. మొత్తం 22 కోచ్‌లతో నడిచే ఈ రైలులో 3 సెకండ్ ఏసీ, 5 థర్డ్ ఏసీ, 10 స్లీపర్ క్లాస్, 4 జనరల్ సెకండ్ క్లాస్ బోగీలు అందుబాటులో ఉన్నాయి.

# ఏపీలో హస్తకళల పర్యాటకం.. పవన్ కల్యాణ్ కీలక ప్రకటన





క్లస్టర్ల వారీగా ఉమ్మడి సౌకర్య కేంద్రాలను (కామన్ ఫెసిలిటీ సెంటర్లు) ఏర్పాటు చేస్తామని, చేతివృత్తుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. అలాగే, కళాకారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం, ఉత్సవం ప్రాంగణంలోని స్టాళ్లను సందర్శించిన పవన్ కల్యాణ్ కళాకారులతో ముచ్చటించారు. కాకినాడ తోలుబొమ్మలాట, ఉప్పాడ జామ్దానీ చీరలు, కలంకారీ కళాఖండాలు, తిరుపతి కొయ్యబొమ్మలు, నరసాపురం లేస్ ఉత్పత్తులతో పాటు అరటి నారతో రూపొందించిన వస్తువులను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయంగా కొన్ని ఉప్పాడ చీరలను, అరటి నారతో చేసిన హ్యాండ్‌బ్యాగ్‌ను కొనుగోలు చేసి కళాకారులను వ్యక్తిగతంగా అభినందించారు. రామాయణ, మహాభారత ఘట్టాలను ప్రతిబింబిస్తూ సాగిన తోలుబొమ్మలాట ప్రదర్శన పవన్ కల్యాణ్‌ను విశేషంగా ఆకట్టుకుంది. ఈ ప్రాచీన కళకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు, రాబోయే గోదావరి పుష్కరాల సమయంలో ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా ఆయన కళాకారులకు హామీ ఇచ్చారు.


## ప్రకటన

ప్రచురణార్థం

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయడం ఏమనగా S.S. ఫాతిమా బీ భర్త పేరు సంత్రాస్ లాల్ బాషు, 26/189, కౌడల్ పేట్, మహమ్మద్ సాబ్ గడ్డ, ఆదోని టౌన్ మరియు మండలం, కర్నూలు జిల్లా, వారు షెడ్యూలు ఆస్తి చెంచు సైనాజ్ భాను మరియు భాను బీ వారి నుంచి ఆదోని స.రి కార్యాలయములో రిజిస్టర్ విక్రయ దస్తావేజులు నంబర్ 133/2024, తేదీ:-08/01/2004, మరియు 132/2024, తేదీ:08/01/2024, పైన తెలిపిన రెండు విక్రయ ద్వారా పొందినారు. సదరు దస్తావేజులకు అప్పుచూపుదాయక దస్తావేజులు మరియు రశీదులు విక్రయ ద్వారా పొందినారు. సదరు దస్తావేజులకు అప్పుచూపుదాయక దస్తావేజులు మరియు రశీదులు 1) రిజిస్టర్ అప్పు చూపుదాయక పత్రం 4592/2006, తేదీ:-06/10/2006, 2) రిజిస్టర్ రశీదు పత్రం 3356/2009, తేదీ:-15/06/2009, 3) రిజిస్టర్ అప్పు చూపుదాయక పత్రం 8784/2010, తేదీ:-09/12/2010, 4) రిజిస్టర్ రశీదు పత్రం 4073/2012 తేదీ:-19/06/2012, 5) రిజిస్టర్ అప్పు చూపుదాయక పత్రం 5170/2015, తేదీ:- 11/06/2015, 6) రిజిస్టర్ రశీదు పత్రం 4746/2019, తేదీ: 01/06/2019, 7) రిజిస్టర్ అప్పు చూపుదాయక పత్రం 1226/2020, తేదీ:-10/02/2020, 8) రిజిస్టర్ రశీదు పత్రం 13807/2023, తేదీ:- 18/11/2023, ధస్తావేజులు అదృశ్యమయినాయి. పైన తెలిపిన లింకు ధస్తావేజుకు సంబందించి ఆదోని 3టౌన్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినారు, దాని నంబరు MLD012600694308, తేదీ 07/07/2026, పైన తెలిపిన దస్తావేజులకు సంబందించి సర్వదికారములు నా క్లయింటుకి కలవు. ఈ ఆస్తి పై ఎవరికైనా ఎలాంటి హక్కు, ఆక్షేపణలు కానీ ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు పైన చిరునామా తెలిపిన న్యాయవాదిని కలసి మీ యొక్క హక్కులు కానీ ఆక్షేపణలు కానీ నిరూపించుకోవలెను. లేనిచో ఈ ఆస్తిపై ఎలాంటి హక్కు అదికారములు లేవని బావించబడును.

దస్తావేజు నంబరు 133/2004 గల షెడ్యూలు

కర్నూలు. రి జిల్లా, ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని మునిసిపాలిటీకి చేరిన, కర్నూలు జిల్లా సర్వే నంబరు 268/2 I-677, I-699/19, నంబరు ఇంటికి సమీపమున గల బయలు జాగా చెక్కుబంది:-

విస్తీర్ణం:
47 1/2 చ.గజములు

చెక్కుబంది:
తూర్పు : మలన్ బీ గారి బయలు జాగా
పడమర : సైనాస్ బాను నీకు మరియు I-677, విక్రయించిన బయలు జాగా
ఉత్తరం : రాస్తా
దక్షిణం : ప్రతాప్ గారి బయలు జాగా
యిందుకు గల కొలతలు
తూ-ప :- 7 1/2 అడుగులు లేక 2-28 మీటర్లు
వు- దక్షిణం:-57 అడుగులు లేక 17.34 మీటర్లు
వెరసి 47 1/2 చ.గజములు

దస్తావేజు నంబరు 132/2004 గల షెడ్యూలు

కర్నూలు. రి జిల్లా, ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆదోని మునిసిపాలిటీకి చేరిన, కర్నూలు జిల్లా సర్వే నంబరు 268/2 I-677, I-699/19, నంబరు ఇంటికి సమీపమున గల బయలు జాగా చెక్కుబంది:-

విస్తీర్ణం
47 1/2 చ.గజములు

చెక్కుబంది:
తూర్పు : బాను బీ 1-677 ఇల్లు నీకు విక్రయించిన బయలు జాగా
పడమర : యిందుపైకి బయలు జాగా
ఉత్తరం : రాస్తా
దక్షిణం : ప్రతాప్ గారి బయలు జాగా
యిందుకు గల కొలతలు
తూ-ప :-7 1/2 అడుగులు లేక 2-28 మీటర్లు
వు- దక్షిణం:-57 అడుగులు లేక 17.34 మీటర్లు
వెరసి 47 1/2 చ.గజములు

ఇట్లు
A.RAJESH KUMAR,
M.A., M.Ed., LLB.
ADVOCATE,
Cell : 7989742323.


# పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్

ఈ సందర్భంగా బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. గర్భిణులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆనాడు ఇందిరాగాంధీ మహబూబ్ నగర్ జిల్లాలో ప్రారంభించిన బాలామృతం పథకం అంచెలంచెలుగా పరిశ్రమగా ఎదిగి పొరుగు రాష్ట్రాలకు కూడా సరఫరా చేసే స్థాయికి చేరుకుందని చెప్పారు. ఇందిరాగాంధీ, సోనియాగాంధీ, ప్రియాంకా గాంధీ నుంచి మంత్రి సీతక్క వరకు ఎంతో మంది మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని, మహిళలను కేవలం గృహ నిర్వహణకే పరిమితం చేయకుండా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో భాగస్వాములను చేస్తామని అన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీలు, సున్నా వడ్డీ రుణాలు అందిస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం పోషకాహార భోజనం ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ పథకాల అమలుకు విద్యాశాఖపై ప్రతి ఏడాదీ రూ.27 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్టు వివరించారు. భోజన నాణ్యతను పర్యవేక్షించేందుకు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేసే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టడమే కాకుండా గర్భిణులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఈ బాలామృతం కొత్త ప్లాంటును ప్రారంభించుకున్నట్టు తెలిపారు. కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇవి ఓటు బ్యాంకు పథకాలు కాదని, విద్యార్థుల భవిష్యత్ బాగు కోసమే తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మిస్తున్న 7 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మహిళల పేరుపైనే కేటాయిస్తున్నామని, హైదరాబాద్ నగరంలో లక్ష ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతను స్వయంగా తీసుకుంటున్నానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శప్రాయ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ ఛైర్మెన్ ఫహీమ్, టీఎస్ఐఐసీ ఛైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ? ఎమ్మెల్యే కడియంపై మంత్రి కొండా సురేఖ ఫిర్యాదు స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. మంత్రిగా తనకు సమాచారం ఇవ్వకుండా కడియం శ్రీహరి దేవాదాయ శాఖపరమైన సమీక్ష నిర్వహించారని, ఆయన అలా సమీక్షించడం పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎంకు ఆమె మూడు పేజీల లేఖ రాశారు.

## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా.. భారత ప్రధాని ఈవెంట్‌కు రికార్డు స్థాయి ఏర్పాట్లు

ప్రధాని నరేంద్ర మోదీ ఈ వారాంతంలో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జూలై 9న జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' ప్రవాస భారతీయ కార్యక్రమానికి రికార్డు స్థాయిలో జనం హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ పర్యటనపై ఆస్ట్రేలియాలోని భారత సమాజంలో విపరీతమైన ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని భారత హైకమిషనర్ నగేష్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. "ప్రధాని మోదీకి ఇక్కడ విపరీతమైన ఆదరణ ఉంది. మార్వెల్ ఎరీనాలో జరిగే ఈవెంట్‌కు 25,000 నుంచి 30,000 మంది హాజరవుతారని భావిస్తున్నాం. కానీ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. ఆస్ట్రేలియాలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. పరిమిత స్థలం కారణంగా చాలా మందికి అవకాశం కల్పించలేకపోయాం" అని ఆయన వివరించారు. కొన్నేళ్ల క్రితం సిడ్నీలో జరిగిన ఇలాంటి కార్యక్రమంలో నాటి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, మోదీని 'ది బాస్' అని సంబోధించిన విషయాన్ని నగేష్ సింగ్ గుర్తుచేశారు. ఈసారి మెల్‌బోర్న్ ఈవెంట్ అంతకుమించి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని కూడా ప్రసంగిస్తారని తెలిపారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆధారపడ్డవని, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ఇరు దేశాలు కోరుకుంటున్నాయని సింగ్ అన్నారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు వార్షిక సదస్సులో పాల్గొంటారు. అదేవిధంగా, క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారాన్ని విస్తరించాలని రెండు దేశాలు భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడా విజ్ఞానం, సాంకేతికత, నిర్వహణ వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. భారత్-ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, దానిని 'క్వాడ్' కూటమితో పోల్చడం సరికాదని నగేష్ సింగ్ స్పష్టం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గణనీయంగా పెరుగుతోందని, క్వాడ్ అనేది నాలుగు దేశాలతో కూడిన ప్రత్యేక ఏర్పాటు అని ఆయన వివరించారు.

## తెలంగాణలో రైతుల భూములపై భారీ కుట్ర జరుగుతోంది

మరోవైపు, భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పోర్టల్‌లో దాదాపు 22 వేల భూ బదిలీలు అక్రమంగా జరిగాయని, రైతులకు తెలియకుండానే వారి భూములు ఇతరులకు మార్చేశారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి తమ ఇష్టానికి బదలాయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ బాగా పని చేస్తుండగా, కాంగ్రెస్ వచ్చాక భూమాఫియా రాజ్యం మొదలైందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూకబ్జాలు పెరిగాయని, రైతుల ఆస్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పార్టీ పేరు వివాదం.. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత

ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, ముందుగా ఎన్నికల సంఘం లేవనెత్తిన అభ్యంతరాలకు సమాధానం ఇవ్వాలని కవితకు సూచించింది. ప్రస్తుత దశలో తాము జోక్యం చేసుకోవడం ఎన్నికల సంఘం విధుల్లో తలదూర్చడమే అవుతుందని కోర్టు స్పష్టం చేసింది. బీఆర్ఎస్ పార్టీ పాత పేరు 'తెలంగాణ రాష్ట్ర సమితి'ని పోలి 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామం వస్తుండటంతో, దీనిపై జూన్ 23న కేంద్ర ఎన్నికల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ పేరు ప్రజల్లో గందరగోళానికి దారితీస్తుందని పేర్కొన్న ఈసీ, 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సూచించాలని కవితను ఆదేశించింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ ఆదేశాలనే కవిత కోర్టులో సవాలు చేశారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కవిత, ఈ ఏడాది ఆరంభంలో సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఆమె ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' పేరుకు ఏప్రిల్‌లో ఈసీ ప్రాథమిక ఆమోదం తెలిపింది. అయితే, ఈ పేరులోని 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త రూపం పాత పార్టీని గుర్తుచేస్తోందంటూ 1,100కు పైగా అభ్యంతరాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం కవితకు నోటీసులు జారీ చేసింది.

## పాతబస్తీలో ఎస్ఐఆర్.. ఈసీకి బీజేపీ ఫిర్యాదు

హైదరాబాద్ పాతబస్తీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డిని కలిసిన ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరగడం లేదని, దానికి బదులుగా మజ్లిస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారానే ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఫారాల పంపిణీకే పరిమితం కాకుండా, పూర్తి చేసిన దరఖాస్తులను అప్‌లోడ్ చేసేందుకు వినియోగించే ఎన్నికల సంఘం అధికారిక యాప్‌ను సైతం మజ్లిస్ నేతలకే అప్పగిస్తున్నారని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొంది. పాతబస్తీతో పాటు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో చాలామంది ఓటర్లకు కనీసం దరఖాస్తు ఫారాలు కూడా అందలేదని వివరించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ సందర్భంగా పలు అంశాలను సీఈఓ దృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాద్‌లో కేవలం ఆంగ్ల భాషలో, జిల్లాల్లో తెలుగులో ఫారాలను పంపిణీ చేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇంటింటి సర్వేను తప్పనిసరి చేయాలని, ఓటర్లు అందుబాటులో లేని పక్షంలో బీఎల్ఓలు కనీసం మూడుసార్లు వారి ఇళ్లను సందర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ విజ్ఞప్తి చేసింది. ఓటర్ల జాబితా సవరణ కోసం జూన్ 25న ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది. జూలై 31న ముసాయిదా జాబితాను, అక్టోబర్ 1న తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించనుంది.

## ఏపీకి పెట్టుబడుల వేట..

## కొరియాలో లోకేశ్ వరుస సమావేశాలు

సియోల్‌లో ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్-జు కోహ్?తో లోకేశ్ భేటీ అయ్యారు. కాకినాడ పోర్టు సమీపంలో పాలీస్టైరిన్ తయారీ కేంద్రాన్ని, మూలపేటలో ప్రపంచస్థాయి నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. అలాగే, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ సీఈవో ల్యూ జె చెయోల్‌తో సమావేశమై... విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హ్యుందాయ్ మోబిస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ బిన్ కిమ్‌తో సమావేశమైన లోకేశ్, ఏపీలో ఈవీ సెమీకండక్టర్స్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో భేటీ సందర్భంగా... ఏపీని డేటా సెంటర్లు, సర్వర్ తయారీకి భారతదేశపు స్థావరంగా మార్చాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా క్వాంటమ్ టెక్నాలజీ రంగంలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టడమే తమ లక్ష్యమని లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో 150 క్యూబిట్‌ల క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు నుంచి, దాని తయారీ వరకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ బిజీ షెడ్యూల్ మధ్య ఆయన ఎల్జీ సైన్స్ పార్క్ లో రోబోతో ఫొటో దిగారు.

## కొత్తగా ల్యాండ్ పూలింగ్ జరిగే గ్రామాల రైతులకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం

సంస్థ (సీఆర్డీఏ) ఆమోదం తెలిపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన



మంగళవారం జరిగిన సీఆర్డీఏ 63వ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వివరాలను పురపాలక శాఖ మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని చెప్పడానికి ఈ నిర్ణయమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రైతులకు ప్రయోజనం చేకూర్చే మరిన్ని ముఖ్యమైన నిర్ణయాలకు కూడా ఈ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. 2024 జూన్ నుంచి భూములు ఇచ్చిన రైతులకు పదేళ్లపాటు ఏటా రూ.40 వేలు కౌలుగా చెల్లించనున్నారు. గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి ఏటా రూ.10 వేల చొప్పున పదేళ్లపాటు చెల్లింపులు జరపాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాలతో భూములు ఇచ్చిన రైతులకు ఆర్థికంగా భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అమరావతి పరిధిలోని ఈనాం భూములకు సంబంధించి దేవాదాయ శాఖకు రూ.159 కోట్లు చెల్లించే ప్రతిపాదనకు కూడా సీఆర్డీఏ ఆమోదం తెలిపింది. రాజధాని అభివృద్ధిలో భాగంగా అమరావతిలోని 25 టౌన్‌షిప్‌లలో ఒక్కో అంతర్జాతీయ పాఠశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, భూసమీకరణకు స్వచ్ఛందంగా ముందుకు రాని వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం రాత్రిలోగా భూములు ఇవ్వని వారి నుంచి మరుసటి రోజు నుంచే భూసేకరణ ప్రక్రియ ప్రారంభిస్తామని మంత్రి నారాయణ హెచ్చరించారు. ఇప్పటికే కొన్నిచోట్ల 2.5 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్లు అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఒకవైపు రైతులకు భరోసా కల్పిస్తూనే, మరోవైపు అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు దోహదపడతాయని భావిస్తున్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి 10 కుటుంబాలు చేరిక..



పాణ్యం జులై 07 పల్లె వెలుగు : మండలంలోని గోరుకల్లు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు గ్రామ నాయకుడు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నంద్యాల రవి కుమార్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి మంగళవారం టీడీపీలో చేరారు.కర్నూల్ మాధవి నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృ ద్ధి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసం నింపుతున్నాయన్నారు. అదే విశ్వాసంతో గోరుకల్లు గ్రామ ప్రజలు టీడీపీలో చేరడం అభినందనీయమన్నారు. టీడీపీలో చేరిన వారిలో వైసిపి వార్డు సభ్యుడు ముల్లర్ సలీం,షాయిన్ భాషా,మద్దిలేటి, హుస్సేన్ బాషా, మహమ్మద్ అలీ,కొట్టం సామన్న,రాము,ఖాసీం వలి,వెంకటరమణ, మల్లెల పెద్ద స్వామి తదితరులు ఉన్నారు.

## పదోన్నతి పై వార్డెన్ బదిలీ

**ఇన్చార్జి వార్డెన్ గపదవి బాధ్యతలు**



దొర్నిపాడు జులై 7 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైనదొర్నిపాడు బాలురవసతి గృహం నందు వార్డెన్ గ నాలుగు సంవత్సరాలు గవిధులు నిర్వహించిన కేసీ రాముడు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గపదోన్నతి పైఆత్మకూరు కుబదిలీ అయ్యారు, బదిలీ అయ్యారు ఆయన స్థానంలో ఇంచార్జి వార్డెన్ గఎర్రగుంట్ల వసతి గృహమునందు విధులు నిర్వహిస్తున్నవార్డెన్ రామకోటిరెడ్డి ఇన్చార్జి వార్డెన్ గ మంగళవారం బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా బదిలీ అయిన కెసి,రాముడు బాధ్యతలు చేపట్టిన రామకోటిరెడ్డి లు మాట్లాడుతూ వసతి గృహం నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన ,రుచికరమైన భోజనంతోపాటు చక్కటి విద్యను కూడా అందిస్తామని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో వసతి గృహం సిబ్బందిపాల్గొన్నారు

## ధ్రువ జీవామృత తయారీ విధానం పై రైతులకు అవగాహన

దొర్నిపాడు జులై 7 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలం వెంకటేశ్వర నగర్ గ్రామంలో మంగళవారం జాతీయ ఆహార భద్రత మరియు పోషణ పథకం లో భాగంగా ధ్రువ జీవామృత తయారీ విధానం పై రైతులకు అవగాహన కల్పించుట అదేవిధంగమినుముపంటక్షేత్రప్రదర్శనకార్యక్రమం నిర్వహించినట్లు ఏవో ప్రమీల తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మినుము పంట సాగు విధానం గురించివివరించారుఅలాగ్రోవీణా విధానంగురించివివరించారు. ద్రవ జీవామృతం



తయారీ విధానాన్ని రైతులకు చేసి చూపించడం జరిగింది అన్నారు. ద్రవ జీవామృతం పంటకు 25-30 రోజుల్లోపు పిచికారీ చేసుకుంటే పంటకు కావలసిన పోషకాలు లభిస్తాయని తెలియజేశామన్నారు.రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంభించాలని రైతులకు తెలియజేశామన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, రైతు సాధికార సంస్థ సిబ్బంది సుబ్బరాయుడురైతులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో లాల్సా వలి స్వామి జియారత్



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బసాపురం గ్రామంలో లాల్సా వలి స్వామి



జియారత్ వేడుకలు మంగళవారం ముగిశాయి. మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామివారిని దర్శించుకుని పూల సూచికలు సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలు (ఫాతేహాలు) నిర్వహించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.లాల్సా వలి స్వామి పీరు ఊరేగింపు వేడుకను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# ప్రశ్న రావణ్ అరెస్ట్ ప్రజాస్వామ్యంపై దాడి .
# రాజకీయ కక్షసాధింపునకు పరాకాష్ట.

**● చట్టాన్ని ప్రతిపక్షాల గొంతు నొక్కే ఆయుధంగా మార్చవద్దు. ● సీపీఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే రాజకీయ ఉద్దేశంతో ప్రశ్న రావణ్‌ను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలపై జరిగిన తీవ్ర దాడి అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు. ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ విధానాలను, వైఫల్యాలను ప్రశ్నించే వారిపై రాజద్రోహం వంటి తీవ్రమైన కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శలను రాజకీయంగా ఎదుర్కోవాల్సింది పోయి, పోలీసు వ్యవస్థను ఉపయోగించి భయభ్రాంతులకు గురిచేయడం రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడేనని అదే తరహా లేదా అంతకంటే తీవ్రమైన వ్యాఖ్యలు అధికార పార్టీ నాయకులు చేసినప్పుడు ప్రభుత్వం స్పందించకపోవడం, ప్రతిపక్షాల విషయంలో మాత్రం చట్టాన్ని కఠినంగా అమలు చేయడం ద్వంద్వ ప్రమాణాలకు నిదర్శనమని విమర్శించారు. అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, ప్రతిపక్షాలకు మరో న్యాయం అమలు చేయడం రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాన్ని అవమానించడమేనని ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరపున మాట్లాడే గొంతులను కేసులు, అరెస్టులతో అణచివేయాలని చేసే ప్రయత్నాలు చివరికి ప్రజాస్వామ్య వ్యవస్థనే బలహీనపరుస్తాయని భిన్నాభిప్రాయాలను చర్చతో ఎదుర్కొనే బదులు నిర్బంధాలతో సమాధానం చెప్పడం అధికార అహంకారానికి నిదర్శనమని అన్నారు. ప్రశ్న రావణ్‌పై నమోదు చేసిన కేసులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, రాజకీయ కక్షసాధింపుతో కొనసాగుతున్న వేధింపులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని అధికార పార్టీకి రక్షణ కవచంగా, ప్రతిపక్షాలకు శిక్షా ఆయుధంగా ఉపయోగించే ధోరణిని వెంటనే విరమించుకోవాలని ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత అని పేర్కొన్న ఆయన, ప్రశ్నించే హక్కును గౌరవించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎన్యూమరేషన్ ఫారం' కోసం సచివాలయాన్ని సంప్రదించండి

**● ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లు 'బుధవారం' సమీప సచివాలయంలో పొందాలి ● ఈసీఐ వెబ్‌సైట్‌లో సైతం ఎన్యూమరేషన్ ఫారం సమర్పించవచ్చు ● ఓటర్లకు కర్నూలు ఈఆర్వో చల్లా ఓబులేసు విజ్ఞప్తి**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఎన్యూమరేషన్ ఫారం ఇంకా అందని ఓటర్లు ఉంటే బుధవారం సమీప సచివాలయంలో సిబ్బందిని సంప్రదించి ఫారం పొందాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. మంగళవారం ఆయన చాకలి వీధి, కొత్తపేట రైతుబజార్ పరిసరాల్లోని 161, 163, 166 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని ఆన్‌లైన్‌లో పూరించి



బాధ్యతాయుతంగా, అత్యంత ప్రాధాన్యంతో తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎన్యూమరేషన్ ఫారం అందని ఓటర్లకు బుధవారం సమీప సచివాలయంలో ఫారం పొందేలా ప్రత్యేక వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు.అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ష్ట్రజూం://జశీ-వతీం.వఎఱ.స్త్రశీజ.ఱఅ/ ద్వారా కూడా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లలో అవగాహన కల్పించేందుకు మంగళవారం నుంచి 10 ఆటోల ద్వారా మైక్ ప్రచారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జి.ఎం. శ్రీకాంత్, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాహిత పనులకు తోడ్పడాలి

- **నగరాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం**
- **నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. మంగళవారం ఆయన ఏ.క్యాంపు, మారుతి మెగా సిటీ, వెంకటరమణ కాలనీ, జొహరపురం ప్రాంతాల్లో పారిశుద్ధ్య, మౌలిక వసతుల పనులను పరిశీలించారు. ఒమేగా ఆసుపత్రి ఎదురుగా ప్రజారోగ్యం, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన మురుగునీటిని తొలగించే చర్యలను పరిశీలించారు. జొహరపురం రోడ్డులో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎడమ వైపున ఉన్న డ్రైన్‌తో అనుసంధానం చేసే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కొండారెడ్డి బురుజు పార్కు వద్ద డిజిటల్ స్క్రీన్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాల కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సానుకూలంగా స్పందించి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో నగరాభివృద్ధి పనులు మరింత వేగవంతంగా పూర్తై మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ రాంమోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులకు నంద్యాల లయన్స్ క్లబ్ పురస్కారాలు.

**పురస్కారాలు అందుకున్న డాక్టర్ అలీ భాష, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ కామిని నాగార్జున, డాక్టర్ ఉయ్యాలవాడ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ గురు ప్రసాద్. వైద్యుల సత్కార కార్యక్రమానికి సహకరించిన సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు కుంచా మహేశ్వరరెడ్డి.**





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఎంపిక చేసిన ఐదు మంది వైద్యులకు లయన్స్ క్లబ్ వైద్యుల దినోత్సవ పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ అలీ భాషా, ప్రముఖ ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ ఉయ్యాలవాడ శ్రీధర్ రెడ్డి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ కామిని నాగార్జున, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ గురు ప్రసాద్ లకు లయన్స్ క్లబ్ వైద్యుల దినోత్సవం పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,ఈ కార్యక్రమానికి సహకరించిన కుంచా మహేశ్వరరెడ్డి,లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్,సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, రీజనల్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, లయన్స్ జిల్లా గ్లోబల్ మెంబర్ షిప్ కోఆర్డినేటర్ రవి ప్రకాష్, అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జననేత కు చిత్రాంజలి

నంద్యాల ప్రతినిధి. జూలై 07 . (పల్లె వెలుగు ):నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు హంస



అవార్డు గ్రహీత కళారత్న చింతలపల్లె కోటేష్ జులై 8 న దివంగత నేత ముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని 14 అంగుళాల పొడవు,11 అంగుళాల వెడల్పు గల డ్రాయింగ్ చార్టు మీద మైక్రో పెన్ను తో, కలర్ పెన్సిల్స్ లతో వై. ఎస్. రాజశేఖరరెడ్డి 8 పోట్రాయిట్ చిత్రాలను వేశారు.అలాగే ఆయన అభిమాన ప్రజలు వైస్సార్ ని స్మరించుకున్నట్లు




వేసారు..ఈ చిత్రం వేయడానికి 6 గంటల సమయం పట్టిందన్నారు.ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ ఈ చిత్రంలో రాజన్న ఎంతో సంతోషం గా తన ధైన శైలి లో నవ్వు తున్నట్లు వేసాను. అలాగే బాల్యం లో, ఎన్ సీ సీ డ్రస్ లో ఉన్నట్లు, వైద్య విద్యార్థిగా వున్నప్పుడు, డాక్టర్ గా వున్నప్పుడు, యవ్వనంలో రాజకీయ ప్రవేశంలో వున్నప్పుడు, అలాగే చిరునవ్వు తో రాజసమైన ఠీవితో వున్నట్లు, చివరిగా ప్రజలకు నమస్కారం చేస్తున్నట్లు వేసాను. ఇలా ఆయన బాల్యం నుండి కడసారి వరకు ఎలా వున్నారో వేసాను. అలాగే ప్రజలు తమ ప్రియతమ నేత వై. ఎస్. రాజ శేఖర్ రెడ్డి జయంతిని గుర్తు చేసుకుంటూ స్మరించుకున్నట్లు వేసాను.రాజన్న ను స్మరించుకుంటున్న ప్రజలలో నేను కూడా ఈ చిత్రం లో వున్నట్లు వేసాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రెండు సార్లు బాధ్యతలు స్వీకరించి అనేక సంక్షేమ పథకాలు పెట్టి పేద,మధ్య ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆరోగ్య శ్రీ నుండి 108 వరకు, ఫీజు రీయింబర్స్ మెంట్ నుండి రుణమాఫీ వరకు ఇలా చెప్పు కుంటూ పోతే చాలా పథకాలు వున్నాయి. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు మాత్రం చరిత్రలో నిలిచి పోయాయి. గురజాడ అప్పారావు అన్నట్లు “వట్టి మాటలు కట్టి పెట్ట వోయ్ గట్టి మేలు తల పెట్ట వోయ్ “ అన్నారు.వైస్సార్ వట్టి మాటల మనిషి కాదు చేతల మనిషి. హామీ ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకున్నారు.అందుకే ఆయన అభిమాన ప్రజలు ఆ మహానేతను ఎప్పటికి మరచిపోరు.ప్రజల హృదయాల్లో శాశ్వతంగా వుంటారు.రాజన్న అభిమానిగా ప్రతి జయంతి రోజున, వర్ధంతి రోజున ఆయన చిత్రం వేసి చిత్రానివాళ్లు అర్పిస్తూ వుంటాను.

# వినోద్ దంపతులు ఇద్దరు మృతి కుటుంబానికి అండగా ఉంటాం

**● ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ● ఫోన్లో బాధితులను పరామర్శించిన ● ఎమ్మెల్యే అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా**

పెద్దకడబూరు, పల్లె వెలుగు జూలై 07 బెంగళూరు నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన పెద్దకడబూరుకు చెందిన గుమ్మల వినోద్ దంపతులు కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మంత్రాలయం శాసనసభ్యులు వై. బాలనాగిరెడ్డి భరోసా ఇచ్చారు.

?మంగళవారం బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వినోద్ దంపతులు ఇద్దరు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చార్లెస్, బాలస్వామి తెలిపారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్పందించారు. ఆయన వినోద్ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి, వారిని ఓదార్చారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వినోద్ దంపతులు మరణం అత్యంత బాధాకరమని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బెంగళూరు నగరంలో మృతి దేహాలు తీసుకురావడంలో కానీ, ఇతర చట్టపరమైన ప్రక్రియల్లో కానీ ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అక్కడ ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా తక్షణమే పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, కుటుంబ సభ్యులు అధైర్యపడవద్దని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే చూపిన చొరవ పట్ల బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# భారత్ మాతాకీ జై..

**ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బీజేపీ కర్నూలు జిల్లా విస్తృతస్థాయి సమావేశం విజయవంతం..**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని శ్రీ మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ ప్రాంగణం నందు నిర్వహించబడిన భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా విస్తృతస్థాయి సమావేషానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ సన్నారెడ్డి దయాకర్ గారు మరియు కర్నూలు జిల్లా ఇంచార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు గారు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస గారు అందరు కలసి పార్టీ బలోపేతం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై కార్యాచరణ, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఎమ్మిగనూర్ నియోజకవర్గంలోని పార్లపల్లి గ్రామం నుండి 30 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ గారి ఆధ్వర్యంలో జనతా పార్టీ పార్లపల్లి సీనియర్ నాయకులు గురుస్వామి సహకారంతో భారతీయ జనతా పార్టీ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ శ్రీ సన్నీ రెడ్డి దయాకర్ గారు ఒ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు గారు, కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీ రామ కృష్ణ పరమహంస గారి సమక్షంలో బిజెపి కండువతో పార్టీలోకి ఆహ్వానించారు..... ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రతి బూత్‌లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో జిల్లా, నియోజకవర్గ, మండల, మోర్చా, శక్తికేంద్ర, బూత్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో



ఎమ్మిగనూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బి ఎల్ నారాయణ గారు, కోటేకల్ సీనియర్ నాయకులు రామాంజనేయులు, బనవాసి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు రాముడు, పార్లపల్లి సీనియర్ నాయకులు గురుమూర్తి, బనవాసి సీనియర్ నాయకులు కర్ణ, తిమ్మాపురం సీనియర్ నాయకులు పెద్దయ్య, మిట్ట సమపురం సీనియర్ నాయకులు రామలింగప్ప, పరశు రాముడు, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, నందవరం సీనియర్ నాయకులు మెకానిక్ శ్రీనివాసులు, నందవరం ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కళ్ళెల్ శివ, మైనార్టీ మోర్చా నాయకులు సుభాన్, అబ్దుల్లా, రజక సంఘం నాయకులు చాకలి హనుమన్న, చాకలి ఉరుకుంద, చాకలి నాగరాజు అలాగే నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్ వాల్మీకి దండు వీరేష్ పాల్గొన్నారు....

# మహానంది మండలంలో జనగణన ప్రారంభం

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని బొల్లవరం, తిమ్మాపురం బుక్కాపురం, తమ్మడపల్లె, గోపవరం గ్రామాల్లో జనగణన చేపట్టినట్లు తహశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు.



మంగళవారం తహసిల్దార్ మాట్లాడుతూ.. జనగణన సెన్సెస్ రాష్ట్రంలో ఫ్రీ టెస్ట్ ట్రయల్ రన్ అర్బన్ (పట్టణం)లో భాగంగా విశాఖపట్నం నందు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో సోమవారం నుండి ప్రారంభమైందన్నారు. మహానంది మండల ఉపాధ్యాయులు మండలంలోని ఎంపిక చేసిన గ్రామాల్లో జనగణన చేపట్టగా ఆర్ఐ సుబ్బారావు పర్యవేక్షించారు. జన గణనకు సంబంధించి వివరాలు సేకరిస్తున్న ఉపాధ్యాయులకు ఆర్ఐ సూచనలు చేశారు.

# బిజెపి రాష్ట్ర సీడ్స్ సెల్ కన్వీనర్ గా నాగేశ్వరరావు



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన బిజెపి నేత పడకండ్ల నాగేశ్వరరావు బిజెపి పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర సీడ్స్ సేల్ కన్వీనర్ గా నియమితులయ్యారు. మంగళవారం ఆయన మాట్లాడారు.. బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు.ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుకి కృతజ్ఞతలు తెలిపారు.

# తాగునీటి సమస్యపై
# ఎంపీడీవోను కలిసిన టీడీపీ నాయకులు

హోళగుంద పల్లె వెలుగు జులై :07 హోళగుంద మండలంలోని సులువాయి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామ టీడీపీ నాయకులు,



గ్రామస్థులు మంగళవారం మండల ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. విరుపాపురం గ్రామం నుంచి సులువాయికి సరఫరా అవుతున్న తాగునీటి మోటార్ ఇటీవల చెడిపోవడంతో గ్రామంలో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకుడు కే. భీమిలింగప్ప చౌదరి మాట్లాడుతూ, చెడిపోయిన మోటార్‌ను అత్యవసరంగా మరమ్మత్తు చేయించి తాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని అధికారులను కోరారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమేష్, మల్లికార్జున, బసవరాజ్, చాకలి గోపాలి, కుమ్మరి లక్ష్మణ్, మోహన్, యాటే దేవన్నతో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోకవరం సబ్ స్టేషన్ నందు నూతన అదనపు బ్రేకర్ ప్రారంభం

కొత్తపల్లి –ˇ : మండలంలోని గోకవరం సబ్ స్టేషన్ నందు కొక్కెరంచ అగ్రికల్చర్ 11 కె వి నూతన అదనపు(ఫిడర్ )బ్రేకర్ ను విద్యుత్ శాఖ ఎ డి రామసుబ్రమణ్యం ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా నేటికీ పైరుకు తగ్గ వర్షాలు కరవకపోవడంతో కొద్దో గొప్పో బోరు బావులలో నీటి వసతి వున్న రైతులు విద్యుత్ మోటార్ల ద్వారా పంటపొలాలకు నీళ్లు పెట్టుకునేందుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా రైతులకు నిరంతరాయంగా 9 తొమ్మిది గంటల కరెంట్ ఇచ్చేందుకే ఈ నూతన అదనపు బ్రేకర్ ను ప్రారంభించడం జరిగింది అన్నారు ప్రస్తుత వాతావరణ దృష్ట్యా ఈదురు గాలులు అధికంగా ఉండడం వలన విద్యుత్ సరఫరాలో చిన్నపాటి అంతరాయం ఏర్పడిన రైతులు ప్రజలు విద్యుత్ శాఖ వారికీ సహకరించాలన్నారు ఈ బ్రేకర్ ప్రారంభ కార్యక్రమంలో ఎ ఇ అభిద్ లైన్ ఇన్ స్పెక్టర్ సుందరయ్య లైన్ మ్యాన్లు నాగిరెడ్డి కిష్టన్నా మరియు సిబ్బంది పాల్గొన్నారు

# నేరనికి తాండలో ఘనంగా బంజారాల కులదైవం సాతి యాడి సీతలా పండుగ



హోళగుంద పల్లె వెలుగు జులై :07 హోళగుంద మండలంలోని నేరనికి తాండ గ్రామంలో బంజారాల కులదైవమైన 7 గురు దేవతలు (సాతి యాడి సీతలా) పండుగను గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు




జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు విజయవంతంగా ముగిశాయి. గ్రామ ప్రజలు ఈ సందర్భంగా అమ్మవారిని ప్రార్థిస్తూ ఈ



ఏడాది పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని, చిన్నారులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా అమ్మవారు కాపాడాలని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్య నాయక్, దేవేంద్ర నాయక్, విజయ నాయక్, వెంకోబ నాయక్, వెంకటేష్ నాయక్ పాటు గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ పరీక్షల మహో శిబిరం -- ఆరోగ్యమే మహాభాగ్యం.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. సమాజ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో రూ.15,000 విలువైన ఉచిత క్యాన్సర్ పరీక్షలను నిర్వహిస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం అన్నారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలో ఉచిత వైద్య శిబిరం తేదీలు, ఈ నెల 12 వ తేదీ నందికొట్కూరు నియోజకవర్గం నెహ్రూ నగర్ గ్రామంలో, ఈ నెల 13 వ తేదీ నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ లో, ఈ నెల 14 వ తేదీన డోన్ పట్టణంలో ప్రత్యేకంగా ఉచిత కాన్సర్ పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, ముందస్తు పరీక్షల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకుందామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## మున్సిపల్ ఎంఈ బాధ్యతలు చేపట్టిన నాగభూషణం రెడ్డి.

*శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ సిబ్బంది.*



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మున్సిపాలిటీలో మున్సిపల్ ఇంజినీర్ (ఎంఈ)గా నాగభూషణం రెడ్డి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు మున్సిపల్ ఎంఈగా పనిచేసిన గురప్ప యాదవ్ కర్నూలుకు బదిలీ కావడంతో ఖాళీ అయిన బాధ్యతలను నాగభూషణం రెడ్డికి అప్పగించారు. ప్రస్తుతం మున్సిపల్ వాటర్ వర్క్స్ డిప్యూటీ ఇంజినీర్ (డీఈ)గా విధులు నిర్వహిస్తున్న నాగభూషణం రెడ్డి, మున్సిపల్ ఎంఈగా అదనపు బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, ఉద్యోగులు నాగభూషణం రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఎస్ఐఆర్ క్షేత్రస్థాయిలో కమిషనర్ తనిఖీ.

### - 33వ వార్డులో ఇంటింటి పరిశీలన.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నంద్యాల మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న మంగళవారం



క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పట్టణంలోని 33వ వార్డు జ్ఞానాపురంలో ఎస్ఐఆర్ పీఎస్ నంబర్లు 109, 110 పరిధిలో ఇంటింటి సర్వేను తనిఖీ చేసి, ఓటర్ల వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించారు. అధికారులు ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చడం, వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయడం, అవసరమైన పత్రాలను సక్రమంగా పరిశీలించడం వంటి అంశాలపై కమిషనర్ సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా, వేగవంతంగా సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్, శానిటేషన్ సూపర్వైజర్లు లక్ష్మీనారాయణ, శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయేంద్ర తీర్థుల 412వ ఆరాధన మహోత్సవాలు






హోళగుంద పల్లె వెలుగు జులై :07 స్థానిక హొళగుంద లో ఉన్న శ్రీ విజయేంద్ర తీర్థుల బ్రిందావనంలో 412వ ఆరాధన మహోత్సవాలు ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జగద్గురు శ్రీమద్భాగవత మఠ పరంపరాచార్యుల ఆశీస్సులతో జరుగనున్న ఈ మహోత్సవాల్లో ప్రతిరోజూ సుప్రభాత సేవ, ధ్వజారోహణం, గోపూజ, ప్రత్యేక పూజలు, హోమాలు, శాస్త్ర పారాయణం, భజనలు, ధార్మిక ప్రవచనాలు, మహామంగళహారతి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 13న ఉత్తరారాధన సందర్భంగా నిర్మలాభిషేకం, మహాపూజ, పూర్ణాహుతి, మహామంగళహారతి, మహాప్రసాద వితరణ, సామూహిక అన్నదానంతో మహోత్సవాలు ముగియనున్నాయి. మహోత్సవాల నిర్వహణకు భక్తులు తమ వంతు సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. ఇందుకోసం అన్నసంతర్పణ, హోమం, పంచామృత సేవ తదితర సేవలకు విరాళాలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ విజయేంద్ర తీర్థుల ఆశీస్సులు పొందాలని విజ్ఞప్తి చేశారు.

# బీజేపీ కర్నూలు జిల్లా విస్తృతస్థాయి సమావేశం







ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 7 ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ లో నిర్వహించబడిన భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా విస్తృతస్థాయి సమావేషానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ జోనల్ ఇంచార్జ్ సన్నారెడ్డి దయాకర్ మరియు కర్నూలు జిల్లా ఇంచార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు మరియు కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ పరమహంస అందరు కలసి పార్టీ బలోపేతం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై కార్యాచరణ, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఎమ్మిగనూర్ నియోజకవర్గంలోని పార్లపల్లి గ్రామం నుండి 30 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ ఆధ్వర్యంలో జనతా పార్టీ పార్లపల్లి సీనియర్ నాయకులు గురుస్వామి సహకారంతో భారతీయ జనతా పార్టీ రాయలసీమ జోనల్ ఇంచార్జ్ సన్నీ రెడ్డి దయాకర్ ఁ కర్నూల్ జిల్లా ఇన్చార్జ్ సంధి రెడ్డి శ్రీనివాసులు , కర్నూలు జిల్లా అధ్యక్షులు రామ కృష్ణ పరమహంస సమక్షంలో బిజెపి కండువతో పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రతి బూత్లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ, పార్టీ విజయానికి అంకితభావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో జిల్లా, నియోజకవర్గ, మండల, మోర్చా, శక్తికేంద్ర, బూత్ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బి ఎల్ నారాయణ , కోటేకల్ సీనియర్ నాయకులు రామాంజనేయులు, బనవాసి సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు రాముడు, పార్లపల్లి సీనియర్ నాయకులు గురుమూర్తి, బనవాసి సీనియర్ నాయకులు కర్ణ, తిమ్మాపురం సీనియర్ నాయకులు పెద్దయ్య, మిట్ట సమపురం సీనియర్ నాయకులు రామలింగప్ప, పరశు రాముడు, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, నందవరం సీనియర్ నాయకులు మెకానిక్ శ్రీనివాసులు, నందవరం ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కళ్ళేల్ శివ, మైనార్టీ మోర్చా నాయకులు సుభాన్, అబ్దుల్లా, రజక సంఘం నాయకులు చాకలి హనుమన్న, చాకలి ఉరుకుంద, చాకలి నాగరాజు అలాగే నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్ వాల్మీకి దండు వీరేష్ పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ నారాయణ స్వామి తో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతుల సంఘాలతో సమావేశమై దివ్యాంగుల సమస్యల పైన చర్చించడం జరిగినది. అందులో ప్రధానంగా దివ్యాంగుల హక్కుల చట్టం 2016 అమలు, దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు మంజూరు, దివ్యాంగుల యుడిడ్ కార్డ్స్, దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ అమలు గురించి, దివ్యాంగుల ఉద్యోగస్తుల సమస్యల గురించి, దివ్యాంగుల రోస్టల్ పాయింట్ గురించి దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ సమస్యల పైన దివ్యాంగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన చర్చించి సమస్యలను పరిష్కరించాలని దివ్యంగా సంఘాల నాయకులు మెమోరాండం చైర్మన్ నారాయణస్వామి కి ఇవ్వడం జరిగినది. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, రాయలసీమ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు బాలసుబ్బయ్య, డి ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నాగరాజు, వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు మరియదాసు, హ్యూమన్ రైట్స్ దివ్యాంగుల విభాగమ అధ్యక్షులు సుధాకర్, నబి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పనుల నిలిపివేతకు నిరసనగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పాదయాత్ర!







పల్లె వెలుగు -డోన్ డోన్ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుండాల చెన్నకేశవ స్వామి దేవాలయ పునః నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం నిలిపివేయడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించారు. కోట్రాయి గ్రామం నుండి గుండాల ఆలయం వరకు ఈ పాదయాత్ర సాగింది. దేవాలయ పనులను అడ్డుకుంటున్న కూటమి నేతలకు దేవుడే మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.

?రూ. 50 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ.. ఈ సందర్భంగా మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని ఆలయాల పునరుద్ధరణ, అభివృద్ధి కోసం దాదాపు 50 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. అందులో భాగంగానే చారిత్రాత్మక గుండాల దేవాలయ పనుల కోసం రూ. 10 కోట్లు కేటాయించి పనులను శరవేగంగా ముందుకు తీసుకెళ్లామని చెప్పారు.

**కమీషన్ల కోసమే బెదిరింపులు:**

?అయితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నేతలు కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను తీవ్రంగా బెదిరిస్తున్నారని బుగ్గన ఆరోపించారు. వారి వేధింపులు, బెదిరింపుల వల్లే ప్రస్తుతం గుండాల దేవాలయ నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని ఆయన మండిపడ్డారు. పవిత్రమైన దైవకార్యాల్లో కూడా రాజకీయాలు చేస్తూ, కమీషన్ల కోసం కక్కుర్తి పడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు.

?భారీగా తరలివచ్చిన వైఎస్సార్సీపీ శ్రేణులు:

?ఆలయ అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించాలనే డిమాండ్తో సాగిన ఈ పాదయాత్రలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

రాష్ట్ర మాజీ మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు

?పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి

?ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి

?వైస్ ఎంపీపీ ఎర్రి స్వామి

?మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్

?మాజీ సింగిల్ విండో చైర్మన్ తిరుమల్ రెడ్డి

?మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు

?వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు మలియాల భాస్కర్ రెడ్డి, మలియాల శ్రీనులతో పాటు పార్టీ అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

# ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

బేతంచెర్ల పల్లె వెలుగు ప్రతినిధి(జులై7) ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేస్తున్న లారీ, ఆటో, జీపు, మినీ లారీ, ట్రాక్టర్, లారీ మెకానిక్, తదితర ట్రాన్స్పోర్ట్ రంగం పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఏ మద్దిలేటి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలను ఉపసంహరించుకొని, ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులందరికీ ఉచిత బీమా సౌకర్యంతో పాటు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్యక్రమంలో భాగంగా స్థానిక బేతంచర్ల మండల తాసిల్దార్ కార్యాలయం ముందు లారీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి బి రామాంజనేయులు, సిఐటియు పట్టణ కార్యదర్శి




ఎస్ కాజా భాష ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత ఈ సమాజం దాదాపు 50 శాతం ట్రాన్స్పోర్ట్ రంగంపైనే ఆధారపడి ఉన్న పరిస్థితి అయితే పాలక ప్రభుత్వాలు ట్రాన్స్పోర్ట్ రంగంపై సవతి తల్లి ప్రేమను చూపించడం సరైంది కాదని వారన్నారు. ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేశామని మాటల్లో చెబుతున్నారు తప్ప ఖచ్చితమైన జీవోలు అమలు చేయకపోవడంతో పాటు డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వలన" మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు " సామాన్య మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రమైన ప్రభావం ఏర్పడిందని వారన్నారు. ఇది చాలదని ట్రాన్స్పోర్ట్ రంగంలో పనిచేసే డ్రైవర్ల పై నేరుగా ప్రభావం చూపే న్యాయ సశీహిత లోని సెక్షన్ 106 (1), (2) సెక్షన్లను ప్రభుత్వం అమలు చేయడం వలన లారీ డ్రైవర్లకు వారు నడిపే వాహనం పొరపాటున ఎవరైనా లారీ కింద పడిన లేదా అనుకోకుండా ప్రమాదం జరిగిన లారీ డ్రైవర్లకు వైరు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు జైలు శిక్ష అమలు అయ్యే విధంగా ప్రభుత్వం జీవోలు జారీ చేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాక్సిడెంట్లు అంటే రోడ్డు ప్రమాదాలకు ఒక డ్రైవర్ మాత్రమే కారణం కాదని అనేక ఇతర కారణాలు కూడా ఉండడానికి అవకాశం ఉందని పాలక ప్రభుత్వాలు సంబంధిత అధికారులు అవగాహన కలిగి ఉండకపోవడం చాలా బాధాకరమని వారన్నారు. ఎల్ ఎల్ ఆర్ పొందాలంటే కంప్యూటర్ విధానాన్ని ఉపసంహరించుకుంటే వాహన డ్రైవర్లకు మంచి ఉపయోగంగా ఉంటుందని వారన్నారు. డ్రైవర్ల మెడకు ఉరితాడు లాంటి జీవో నెంబర్ 21ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. రోడ్డు ప్రమాదాలకు డ్రైవర్లే ప్రధాన కారణమని సాకు చూపించే దిక్కుమాలిన జీవోలను జారీ చేయడం ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారి కోరారు. లేనిపక్షంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమ పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మారుతి, ఆర్ ఐ హేమంత్ రెడ్డి లకు ట్రాన్స్ఫర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎస్ కాజా బాషా, ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి మద్దిలేటి, రామకృష్ణ, రామళ్లకోట మద్దయ్య, గద్ద గఫూర్, శంకరాపురం నారాయణ, వెంకట రాముడు, జొల్లు మద్దిలేటి, కోట్ల మధు, ఎం మద్దయ్య, గుర్రప్ప,లక్ష్మన్న, శ్రీరాములు,బాల మద్దిలేటి, ఈశ్వర ప్రసాద్,రాజశేఖర్, అయ్యన్న,బుక్కాపురం మల్లికార్జున,బైనపల్లి రాజు, పెద్ద నాగేశ్వరరావు, రేపల్లె రాజు రాంప్రసాద్,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇటిక్యాల గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**-- ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ**



కొలిమిగుండ్ల పల్లె వెలుగు న్యూస్ ప్రతినిధి:- కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఈరోజు ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత జన్మదిన వేడుకలు మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్పీఎస్) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చేయడం జరిగినది వివరాల్లోకి వెళితే. వేడుకలు నంద్యాల జిల్లా, కొలిమిగుండ్ల మండలం, ఇటిక్యాల గ్రామంలో బనగానపల్లె నియోజకవర్గ ఎంఎస్పీ మాదిగ దస్తగిరి కచ్చన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మాదిగ సమాజ హక్కుల సాధన కోసం ఆయన చేస్తున్న నిరంతర పోరాటాన్ని కొనియాడారు. అలాగే ఎంఆర్పీఎస్ 32 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, సామాజిక న్యాయం మరియు ఎస్సీ వర్గీకరణ సాధన వరకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మాదిగ దస్తగిరి పులి, కిషోర్ బాబు, ధనుష్, అడ్వకేట్ దస్తగిరి, దస్తగిరమ్మ, చిన్న ఓబులమ్మతో పాటు గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు మరియు మాదిగ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుటుపల్లె చెరువును రిజర్వాయర్ గా మార్చి హంద్రీనీవా ఎత్తిపోతల ద్వారా నీటిని నింపాలని అర్జీ ఇచ్చిన రైతు సంఘం నాయకులు

**ఏపీ రైతు సంఘం నాయకులు ఇచ్చిన అర్జీకి స్పందించిన ఎమ్మెల్యే**



బేతంచెర్ల జులై 7 ( పల్లెవెలుగు) నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచెర్ల మండలం గుటూపల్లి గ్రామంలో నిర్వహించిన వాక్ బోర్డ్ భూముల పరిష్కార వేదిక సమయంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి పి.రామ్మోహన్, వారు మాట్లాడుతూ పూర్తిగా మెట్ట ప్రాంతము మండలంలోని రైతులందరూ కూడా పూర్తిగా వర్షం పై ఆధారపడి పంటలు సాగు చేయుచున్నారని, బోరు బావుల మీద ఆధారపడి పంటలు పండిస్తున్నారని వర్షాలు కురవకపోతే ఫైర్లు ఎండిపోయి పరిస్థితి ఉందని, రైతులు నష్టాల పాలవుతున్నారని పంటలు సాగు చేసి అప్పులు తీర్చలేక ఆత్మహత్య లు చేసుకున్న పరిస్థితి ఉందని జిల్లాలో బేతంచెర్ల మండలం చుట్టూ ఉన్న మండలాలకు సాగునీరు అందుతుందని బేతంచెర్ల మండలంలో ఒక్క ఎకరాకు కూడా సాగునీరు లేదని, మండలంలోని గుటుపల్లి చెరువు200 ఎకరాలలో విస్తరించి ఉందని,రాజుల కాలంలో నిర్మించిన ఈ చెరువుకు ఎక్కువ వర్షాలు పడి చెరువుకు నీరు వస్తే రైతు పొలాల్లో వేసుకున్న బోరుబావులకు నిరు లభిస్తుందని,వర్షాలు పడకపోతే బోరుబావులు ఎండిపోతున్నాయని,గుటుపల్లి పల్లి చెరువును రిజర్వాయర్ గా మార్చి హంద్రీనీవా ద్వారా నిరు నింపితే మండలంలోని 13 గ్రామాలు బోరుబావులకు నీరు పుష్కలంగా అందుతుందని ఎమ్మెల్యే గారికి వివరించి అర్జీ ఇవ్వడం జరిగింది . ఎమ్మెల్యే స్పందించి రైతు సంఘం నాయకులు ఇచ్చిన అర్జీని రైతులకు వివరించి రాబోయే కాలంలో చెరువును పరిశీలించి, సర్వే చేయించి ప్రజలందరికీ ఉపయోగపడే చెరువును రిజర్వాయర్ గా మార్చి హంద్రీనీవా ఎత్తిపోతల ద్వారా నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని గ్రామ రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం బేతంచెర్ల మండల అధ్యక్షులు సిహెచ్ మద్దిలేటి స్వామి, మండల కార్యదర్శి పి.రామమోహన్,రైతు సంఘం నాయకులు బాల శేఖర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ప్రెస్ మీట్ కామెంట్స్..

**● వైసీపీకి డైవర్షన్ పాలిటిక్స్ కొత్తది కాదు . ● అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా అదే రాజకీయాలు చేస్తోందని విమర్శించిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి .**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలో నూతన వైయస్ విగ్రహం ఏర్పాటు వద్ద ఉన్న శిలాఫలకాన్ని తీసేస్తే ఊరుకునేది లేదు అంటూ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి హెచ్చరించారు.

నంద్యాలలో శిల్పా కుటుంబం వివాదాలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆరోపించారు. గతంలో చంద్రబాబు నాయుడు నంద్యాలకు వచ్చిన సమయంలో కూడా ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టించారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు ముందు వైఎస్ విగ్రహ ఆవిష్కరణ పెట్టడం వెనుక రాజకీయ ఉద్దేశం ఉందని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి వ్యాఖ్యానించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసాన్ని టీడీపీ అప్పుడే ఖండించిందని స్పష్టం చేశారు. రాజకీయ నాయకులందరికీ గౌరవం ఇవ్వడం టీడీపీ సంప్రదాయమని పేర్కొన్నారు.

వైఎస్ విగ్రహం ధ్వంసం చేసిన వారు వైసీపీ కార్యకర్తలేనని వీడియోల ద్వారా బయటపడిందని ఆరోపించారు. వీడియోలు బయటకు రాకపోయి ఉంటే టీడీపీపై నింద వేసేవారని అన్నారు. భూమా నాగిరెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై అభిమానంతో జిల్లాలో అనేక విగ్రహాలు ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. శిల్పా కుటుంబం వైఎస్ పేరు ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా లాభపడిందని ఆరోపించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న వైఎస్ విగ్రహం వద్ద భూమా నాగిరెడ్డి శిలాఫలకాన్ని తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. నిజంగా శిలాఫలకం ఉంటే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటానని, లేకపోతే ఇది నీచ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు.

ప్రజలు శిల్పా కుటుంబ రాజకీయాలను గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. శిల్పా రవి చేసిన ప్రెస్‌మీట్‌ను "నటన"గా అభివర్ణిస్తూ ఎద్దేవా చేశారు. శిల్పా సహకర్ మూసివేస్తున్నారన్న ఆరోపణలను ఖండిస్తూ, ప్రజలు ఇతర చోట్ల కూడా కొనుగోళ్లు చేస్తున్నారని అన్నారు. మార్కెట్ యార్డు టెండర్లలో అందరికీ అవకాశం కల్పిస్తున్నారని, దానిని కూడా కక్షసాధింపు రాజకీయంగా చూపుతున్నారని భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి విమర్శించారు. మార్కెట్ యార్డులో పార్టీ కార్యాలయం ఏర్పాటు అంశంపై శిల్పా చేసిన విమర్శలను ఖండించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కర్నూలు ఆర్ఎస్ రైల్వే సర్కిల్ సెంటర్లో ఏపీ ఆగ్రో సంబంధించిన 1. 60 సెంట్లను పార్టీ కార్యాలయానికి కేటాయించారు కదా ? మరి దాన్ని ఎందుకు ప్రశ్నించలేదు ? ప్రభుత్వ స్థలాలు అనేకం ఉండగా, పార్టీ కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ నిర్ణయమని పేర్కొన్నారు.

# నంద్యాలలో 70 మంది దివ్యాంగులకు ఉచిత హీరో మోటార్ సైకిళ్ల పంపిణీ.

**దివ్యాంగుల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ఎన్ ఎం డి ఫిరోజ్.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని పోలూరు రోడ్డులో గల జీవనజ్యోతి అంధుల పాఠశాల ప్రాంగణంలో 70 మంది దివ్యాంగుల లబ్ధిదారులకు ఉచితంగా హీరో మోటార్ సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ సంస్థ చైర్మన్ గడుపుటి నారాయణస్వామి , నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, జిల్లా డిసేబుల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా హాజరై లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫిరోజ్ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం, ఆత్మగౌరవం, స్వావలంబనకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు నెలకు రూ. 6,000 సామాజిక భద్రతా పెన్షన్, మంచానికే పరిమితమైన లబ్ధిదారులకు రూ. 15,000 పెన్షన్ అందజేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దివ్యాంగులు, బెడ్-రిడెన్ బాధితులకు ఈ స్థాయిలో ఆర్థిక భరోసా కల్పిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు.

అలాగే, పెన్షన్‌లతో పాటు ఉచిత మోటార్ సైకిళ్లు, ఉపకరణాలు, విద్య, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల ద్వారా దివ్యాంగులను అన్ని రంగాల్లో సాధికారత వైపు నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర చైర్మన్ గడుపుటి నారాయణస్వామి మాట్లాడుతూ, దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వారికి మరింత స్వావలంబన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ సంఘాల నాయకులు రమణయ్య, ఉప్పరి సురేష్








కుమార్, గోవిందు నాయుడు, బోయ రామకృష్ణ, డి హుస్సేన్ వలి మరియు దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాలువ నిర్మాణ పనులకు ఎం.పీ సీఎం రమేష్ సిఫారసుతో నిధులు మంజూరు !

అనకాపల్లి, జూలై 07( పల్లె వెలుగు దినపత్రిక) జీవీఎంసీ 50 లక్షలు నిధులు మంజూరు



శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పిలా గోవింద సత్యనారాయణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ సిఫారసులతో మంజూరు అయిన నిధులతో కొత్తూరు నరసింహారావుపేటలో కాలువ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని 84వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాదంశెట్టి నీలబాబు తెలియజేశారు. కాలువ లేకపోవడం వల్ల కొత్తూరు నరసింహారావు పేట ప్రజలు ఇంటిలో వినియోగించే మీరు బయటికి వెళ్లే మార్గం లేక చాలా ఇబ్బందులు పడ్డారని పార్టీ నాయకులకు తెలియజేసిన పిదవ పరిశీలించి నిధులు మంజూరుకు సిఫార్సులు చేయడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారని, మాజీ కార్పొరేటర్ మాదంశెట్టి చిన్న తల్లి సహకారం అందించారని ఈ సందర్భంగా ప్రజలు తెలియజేశారని నీలబాబు అన్నారు. ఈ కార్యక్రమం లో కసిరెడ్డి సత్యనారాయణ చూచికొండ వెంకటరమణ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# కోసువారిపల్లె లో చస్తే ఆరడుగుల స్థలము కరువే ! దళితుల పరిస్థితి దారుణం



ములకలచెరువు / తంబళ్లపల్లె జూలై 7 ( పల్లె వెలుగు దినపత్రిక) ప్రతినిధి: తంబళ్లపల్లి మండలం కోసువారిపల్లె లో స్మశాన వాటిక లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానిక టిడిపి నాయకులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం కోసువారిపల్లె లో దళితుడు మృతి చెందడంతో మృతదేహం ఖననానికి స్థలం లేక తవ్విన గుంతల్లోనే తవ్వక తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి గతంలో కోసువారిపల్లె టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, టిడిపి కూటమి నాయకులు గత వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో ఇండ్ల నిర్మాణాలకు పనికిరాని (చౌడు,ఊటు భూమి) స్థలాన్ని కొని లబ్ధిదారులు నిర్మాణాలకు ఒప్పుకోకపోవడంతో నిరుపయోగంగా వదిలేశారు. ఆ స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయిస్తే స్థానిక ప్రజలకు దశాబ్దాలుగా స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్య తీరుతుందని జిల్లా మంత్రి తోపాటు పలువురు నాయకులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదు. కోసువారిపల్లె లో సుమారు 500 కుటుంబాలు తోపాటు దళిత గిరిజనులకు స్మశాన వాటిక లేక పోవడం విచారకరం. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి కోసువారిపల్లెలో స్మశాన వాటిక ఏర్పాటుకు సహకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

బొమ్మూరు, జూలై 07 ( పల్లె వెలుగు దినపత్రిక) :- తూర్పు గోదావరి జిల్లా బొమ్మూరు





అరుంధతిపేటలో మంగళవారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ సమాజానికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా వేలాదిమంది మాదిగలు, రెల్లి తదితర ఉప కులాలకు ఉద్యోగాలు దక్కేలా చేశారని, ఆరోగ్యశ్రీ పథకం సాధనలో, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్ల కోసం, ఎస్సీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్ల కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాతపూడి వెంకటేష్, ఎంఈఎఫ్ అడ్వైజర్ రాయి రాంబాబు, అధ్యక్షులు కొల్లి శాంసన్, ఎంఎల్ఎఫ్ జాతీయ నాయకులు కొత్తపల్లి ప్రసాద్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు లజపతిరాయ్, లంక మోహన్ ప్రకాష్, ట్రెజరర్ చంద్రమల్ల రాజు, ఎంఈఎఫ్ ఈజీడీటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుడెల్లి అర్జున రావు, ఉపాధ్యక్షులు పెనుమాక సామ్యూల్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి యార్లగడ్డ సతీష్ మాదిగ, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు పెనుమాక శాలెం రాజు, డోకుబుర్ర రాజబాబు, స్పోక్స్ పర్సన్ కొల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## నీరా తాటి ఉత్పత్తులకు ప్రపంచ స్థాయి మార్కెట్ లక్ష్యం

రాజమహేంద్రవరం, జూలై 07 ( పల్లె వెలుగు దినపత్రిక) :- రాష్ట్రంలో గీత కార్మికుల ఆర్థికాభివృద్ధి, తాటి ఆధారిత పరిశ్రమల విస్తరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని



ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నీరా, తాటి బెల్లం వంటి విలువ ఆధారిత ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించడం ద్వారా బీసీలకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామన్నారు. గీత కార్మికుల కోసం వైన్ షాపులు, బార్ల కేటాయింపులో 10 శాతం రిజర్వేషన్లు, లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పించామని, చెట్టు ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం అందజేస్తామని వెల్లడించారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీల సాధికారతకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీసీ కార్పొరేషన్లు నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. ఎక్సైజ్ కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ మహారాష్ట్ర తరహాలో నీరా ప్రాసెసింగ్ సాంకేతికతను గ్రామీణ స్థాయికి విస్తరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ గురుమూర్తి, నాయకులు మజ్జి రాంబాబు, కాశీ నవీన్ కుమార్, అత్తి సత్యనారాయణ, యిన్నమూరి దీపు, బుడ్డిగ రవి, దాస్యం ప్రసాద్ పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి పక్కా ప్రణాళిక జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి,జూలై 07( పల్లె వెలుగు దినపత్రిక): జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగ్గ క్రిమినల్



కేసులు మరియు ఆర్థిక నేరాలను జాతీయ లోక్ అదాలత్ వేదికగా త్వరితగతిన పరిష్కరించేందుకు అనకాపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధమైంది. ఈ నెల 11న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి ఉన్నతాధికారులు మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.పరిష్కారాల పెంపుపై ఎస్పీ దిశానిర్దేశంఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, చట్టపరమైన వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడంలో లోక్ అదాలత్ అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. గతంలో నిర్వహించిన లోక్ అదాలత్ ఫలితాల కంటే, ఈసారి మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగ్గ కేసుల పరిష్కారాల సంఖ్యను గతంతో పోలిస్తే కనీసం 10 శాతం పెంచాలని స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. నేటి కాలంలో పెరుగుతున్న ఆర్థిక సైబర్ నేరాలపై ఎస్పీ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. సైబర్ నేరాల బారిన పడి బాధితులు కోల్పోయిన సొమ్మును, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హోల్డ్ మనీ' (ఇశీశ్రీఏ వీశీఅవఎ) రూపంలో తిరిగి ఇప్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. లోక్ అదాలత్ ద్వారా ఇటువంటి ఆర్థిక నేరాలకు సంబంధించిన కేసులను పరిష్కరించి, బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ వివాదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందని ఎస్పీ గుర్తుచేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్.హెచ్.ఓలకు సూచించారు. కేసుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా, పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన హెచ్చరించారు.

## ములకలచెరువులో ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ములకలచెరువు,జూలై7 ( పల్లె వెలుగు దినపత్రిక)





ప్రతినిధి: తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు మండలంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజును మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం వేడుకలు జరుపుకున్నారు. ములకలచెరువు మండల కేంద్రంలోని జాతీయ రహదారి మూడు రోడ్ల కూడలిలో ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ప్రతాప్ కుమార్ ఇన్చార్జి తిరుపాల్, మండల అధ్యక్షులు మల్లికార్జున ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలిలో జండా ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ స్థాపించిన ఎమ్మార్పీస్ 30 సంవత్సరాలు సుదీర్ఘ కాలంగా పోరాటాలు చేసి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగిందన్నారు. సమాజంలో మాదిగలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా చేసింది మందకృష్ణ మాదిగేనన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారికి తోడుగా ఉంటూ హక్కులు సాధించడంలో ఎమ్మార్పీఎస్ ముందుందన్నారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం గౌరవా ధ్యక్షులు ఆదినారాయణ, ఎంఈఎఫ్ నాయకులు టీచర్ నరసింహులు మాట్లాడుతూ సమాజంలో వెనుకబడ్డ దళితులు విద్యతోనే అన్ని సాధించవచ్చునని తెలిపారు. కాబట్టి ప్రతి దళిత విద్యార్థి ఉన్నత స్థాయిలో విద్యనభ్యసించి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ సమాజంలో మాదిగలకు గౌరవం తెచ్చిపెట్టిందన్నారు. నేటి యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మందకృష్ణ మాదిగ ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, మండల గౌరవ అధ్యక్షులు తుడుం శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు తోపు రమణప్ప, అంజి, రఘునాథ్ రగునాథ్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## యానంలో శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

యానం, జూలై 07 ( పల్లె వెలుగు దినపత్రిక) :- శ్రీ భూ సమేత వెంకటేశ్వర



స్వామి వారి నూతన ఆలయ నిర్మాణ పనులను పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనుల పురోగతిపై ఆయన ఆరా తీయడమే కాకుండా, జరుగుతున్న పనుల నాణ్యత మరియు గడువులోగా పనులు పూర్తి చేసే అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ నిర్మాణాన్ని అత్యంత సుందరంగా మరియు అత్యుత్తమ ప్రమాణాలతో చేపట్టాలని మంత్రి సూచించారు. ఆలయ నిర్మాణ పనుల పరిశీలన సందర్భంగా మంత్రి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఇదొక ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అని, నిర్మాణంలో ఎటువంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు

## ప్రగతి పథంలో రావులపాలెం ఆర్టీసీ డిపో - మేనేజర్ కుమార్

రావులపాలెం, జూలై 07 ( పల్లె వెలుగు దినపత్రిక) :- రావులపాలెం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టి నేటితో ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్ కుమార్ నేతృత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసలు అందుకుంటున్నాయి. గత ఏడాది కాలంలో



ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, డిపోను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి పనులు వేగవంతమయ్యాయి. బస్ స్టేషన్ ఆవరణకు పెయింటింగ్ పనులు చేపట్టడంతో పాటు, నూతన టాయిలెట్లు, ప్రయాణికులకు కొత్త కుర్చీలు, అదనపు ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. ఆర్వో, ప్లాంట్ ద్వారా సురక్షిత మంచినీరు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలివేంద్రం అందుబాటులోకి తెచ్చారు. ప్రజల విజ్ఞప్తి మేరకు వాడపల్లి మార్గంలో బస్సుల సంఖ్యను పెంచారు. స్త్రీ శక్తి పథకం అమలు తర్వాత పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఉద్యోగుల ఆరోగ్యం కోసం ప్రత్యేక యోగా తరగతులు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. డిపోలో పరిశుభ్రత, క్రమశిక్షణపై సిబ్బందికి అవగాహన కల్పిస్తూ నాణ్యమైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని డిపో మేనేజర్ వై.వి.వి.ఎన్ కుమార్ పేర్కొన్నారు.

## యానాం రైతుల సమస్యలపై కాకినాడ కలెక్టర్ తో మంత్రి మల్లాడి కృష్ణారావు చర్చలు

యానాం, జూలై 07 ( పల్లె వెలుగు) :- రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పుదుచ్చేరి మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం



కాకినాడ కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్ శివరాజ్ మీనా పాల్గొన్నారు. దర్యాలతిప్ప రైతులకు సాగునీరు సకాలంలో అందడం లేదని, కాలువ ద్వారా నీటి విడుదల నిలిచిపోవడంతో రైతులు పడుతున్న ఇబ్బందులను మంత్రి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సంబంధిత అధికారులతో ఇప్పటికే చర్చించినట్లు పేర్కొన్నారు. అనంతరం ఓఎన్‌జీసీ పరిహారం అంశంపై మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అందిన నివేదిక మరియు కంపెనీకి అందించిన సమాచారంపై మంత్రి ఆరా తీశారు. కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి పూర్తిస్థాయి నివేదిక ఇంకా అందలేదని కాకినాడ కలెక్టర్ బదులిచ్చారు. నివేదిక వచ్చిన వెంటనే అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పందులంక ప్రాంత భూవివాదంపై మంత్రి వివరిస్తూ, యానాం భూభాగంలో వివాదం కారణంగా అభివృద్ధి పనులు ఆగిపోయాయని, దీనిపై స్పష్టతనిచ్చి ఆటంకాలు తొలగించాలని కోరారు

## భూ రికార్డుల ప్రక్షాళనపై రాష్ట్రస్థాయి సమీక్ష, జిల్లాలో వేగవంతంగా రీ సర్వే ప్రక్రియ

అమలాపురం, జూలై 07 ( పల్లె వెలుగు దినపత్రిక) :- రాష్ట్రంలో భూ రీ సర్వే,



22-ఏ నిషేధిత భూముల జాబితా సవరణ, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ మరియు ఐవీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జి. జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి పాల్గొన్నారు. భూ సర్వేను పారదర్శకంగా పూర్తి చేయాలని, 22-ఏ భూముల సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జాయింట్ కలెక్టర్ వైఖోం నైదియా దేవి మాట్లాడుతూ జిల్లాలో భూ పరిపాలన సంస్కరణలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రికార్డులను సిద్ధం చేసి, అర్హులకు సకాలంలో పాస్ పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. 22-ఏ భూముల దరఖాస్తులను పరిశీలించి, అర్హత ఉన్న వాటిని డీ-నోటిఫై చేసే ప్రక్రియను వేగవంతం చేశామని ఆమె వివరించారు. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుండి వస్తున్న ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, జిల్లా సర్వే శాఖ అధికారి కే. ప్రభాకర్, ఆర్డీవో ఏ. సరళావతి, ఉప తహశీల్దార్ వంశీ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# మహా శిల్పిబాలవీరాచారి కళామతల్లిముద్దుబిడ్డ

**మహాశిల్పి బాలవీరాచారి జీవిత చరిత్ర టైటిల్ సాంగ్ ఆవిష్కరణ**



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7, పల్లె వెలుగు శిల్పకళా రంగంలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్న మహా శిల్పి బాల వీరాచారి జీవిత చరిత్రకు సంబంధించిన 'టైటిల్ సాంగ్' ఆవిష్కరణోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక శారద శిల్పకళా మందిరంలో దురుగడ్డ రవీంద్రచారి ఆధ్వర్యంలో బాల విరాచారి షార్ట్ ఫిల్మ్ లోని గీతాన్ని విడుదల చేశారు. ?మహా శిల్పి బాల వీరాచారి కళారంగానికి చేసిన విశేష కృషిని, ఆయన జీవన ప్రస్థానాన్ని నేటి తరానికి తెలియజేసే అద్భుతమైన ఉద్దేశంతో ఈ టైటిల్ సాంగ్‌ను రూపొందించారు. పాట ఆవిష్కరణ అనంతరం ఆయన శిల్పకళకు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమానికి బాలవీరాచారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శిల్పకళాభిమానులు, ప్రముఖులు, యాక్టర్ రామమనోహర్ నాయుడు, ఆర్టిస్ట్ నీరజ హేమ, లిరిక్ రైటర్ అండ్ కో డైరెక్టర్ భైరం లక్ష్మిశేఖర్, డిపిఒ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కంటే సభలు ప్రచారానికి టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నది

**వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి**



ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 7 పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎల్లుండి బనగానపల్లె పర్యటనను పురస్కరించుకుని, ఆళ్ళగడ్డ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ప్రభుత్వంపై సూటిగా ప్రశ్నలు సంధించారు. మంగళవారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కంటే సభలు, ప్రచారానికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని కేవలం సభలు, సమావేశాలతో కాలక్షేపం చేయడం కాకుండా, ముఖ్యమంత్రి నేరుగా పొలాల్లోకి వచ్చి రైతుల వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని భూమా కిషోర్ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న సాగునీటి ఎద్దడి, యూరియా కొరత, మరియు గిట్టుబాటు ధరలు లేక అల్లాడుతున్న అన్నదాతల సమస్యలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. ముఖ్యంగా మొక్కజొన్న, జొన్నల కొనుగోలులో జరుగుతున్న అక్రమాలను ఎండగట్టారు. అలాగే అహోబిలం క్షేత్రం మఠానికి సంబంధించినదని, అందులో ప్రభుత్వ జోక్యం అనవసరమని ఆయన వ్యాఖ్యానించారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ ఏర్పాటు చేసిన టోల్‌గేట్ వ్యవస్థను వెంటనే తొలగించాలని కోరారు. దేవుడు సొమ్ము తిన్న ఏ ఒక్కరు బాగుపడ్డ చరిత్ర లేదని రేపు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినవెంటనే ఈ టోల్‌గేట్ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.చిత్తశుద్ధి ఉంటే సీఎం పర్యటనలో రైతుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలని, లేనిపక్షంలో ఇవన్నీ కేవలం మభ్యపెట్టే చర్యలేనని భూమా కిషోర్ రెడ్డి తేల్చి చెప్పారు.

## పెండింగ్‌లో ఉన్న వక్ఫ్ బోర్డ్

# భూముల పరిష్కారంను రైతులకు వివరిస్తున్న ఎమ్మెల్యే

పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (జులై 7 ):-- మంగళవారం సాయంత్రం మండలం లో ని



గుటుపల్లె పంచాయతీలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి రైతులతో స్ వ ూ ఎే శ్ ం నిర్వహించారు. గుటుపల్లె, నా గ వ ం ల క ం ం ట, హిమాపురం, తావిసి కొండ, హుసేనాపురం గ్రామాలకు చెందిన సుమారు 2000-2500 ఎకరాల భూములు వక్ఫ్ పరిధిలో ఉన్నాయనే విషయంపై రైతులు బేతంచెర్ల మండలంలో 2008 నుండి పెండింగ్‌లో ఉన్న వక్ఫ్ భూముల సమస్యకు త్వరలో పరిష్కారం లభించనుంది. ఈ మేరకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఈ సమస్యను పరిష్కరిస్తామన్నారు. నెల 9వ తేదీన బనగానపల్లెకు ముఖ్యమంత్రి వస్తున్న సందర్భంలో మంచి వార్త వస్తుందని ఆయన చెప్పారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా రైతులు పంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని చెప్పారు. పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నప్పటికీ, మీ సేవలో అడంగల్, 1బీ రికార్డులు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో క్రాప్ లోన్లు, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాల డబ్బులు అందడం లేదని వివరించారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం త్వరలో పూర్తి చేస్తారని రైతులు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యల్ల నాగయ్య, మాజీ ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి మోహన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలి

**-డోన్ మార్కెట్ యార్డ్‌లో ఘనంగా ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ**

**-రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే కోట్ల**





పల్లె వెలుగు -డోన్ వ్యవసాయమే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డోన్ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన రైతులకు ఉచిత వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు.

**సాగు ఖర్చులు తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం:**

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సాగు ఖర్చులను తగ్గించి, వారు అధిక దిగుబడులు సాధించేలా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు సకాలంలో అందించడం ద్వారానే మెరుగైన పంట దిగుబడులు సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి రైతు సాంప్రదాయ పద్ధతులతో పాటు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని, ఇందుకోసం వ్యవసాయ శాఖ అధికారులు అందించే సూచనలు, సలహాలను పాటించాలని సూచించారు. రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: రైతుల అభ్యున్నతికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు త్వరితగతిన చేపడతామని స్పష్టం చేశారు. ప్రభుత్వ లబ్ధిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, డోన్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజా రేణుక, వలసల రామకృష్ణ, పణి రాజ్, ఏ డి ఏ సునీత, ఏవో శ్రీనివాసరెడ్డి, హరికిషన్, సామాన్య రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేదు.




**● వాట్సాప్‌లోనే 1,126 ప్రభుత్వ సేవలు ● ఏపీలో 'మన మిత్ర' డిజిటల్ విప్లవం ● 17.6 లక్షల ఫిర్యాదుల పరిష్కారం, ● ఏడాదికి ?84.22 కోట్ల ఆదా ● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ గవర్నెన్స్ ● ప్రజల చుట్టూనే పాలనలి ● ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త 'డేటా గవర్నెన్స్**

*విజయవాడ బ్యూరో చీఫ్ జులై 7 పల్లె వెలుగు భారతదేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×)ను వాడుతున్నాయి. 'కానీ, ఆంధ్రప్రదేశ్ మాత్రం అందరికంటే ఒక అడుగు ముందుకు వేసి, ఏకంగా ప్రభుత్వ పాలనా వ్యవస్థలోనే ూ×ని ఒక భాగం చేస్తోంది'. ఏదో ఒకటి రెండు పథకాలకు మాత్రమే ూ×ని పరిమితం చేయకుండా, సిటిజన్ సర్వీసులు, రియల్ టైమ్ గవర్నెన్స్, డేటా అనలిటిక్స్, సంక్షేమ పథకాల డెలివరీ--- వీటన్నింటినీ ఒకదానితో ఒకటి అనుసంధానిస్తూ ఒక పెద్ద డిజిటల్ వ్యవస్థను ఏపీ ప్రభుత్వం తయారు చేస్తోంది. కేవలం పనులను డిజిటల్ రూపంలోకి మార్చడమే కాకుండా, రాబోయే సమస్యలను ముందే ఊహించి, సరైన నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత వేగంగా, సులువుగా అందించడమే దీని ముఖ్య ఉద్దేశం.*

లి'ఈ మార్పుపై ఆర్టీజీఎస్ (ఽ+ూ) మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు ఏఐ (ూ×) అనేది కేవలం ఒక టెక్నాలజీ మాత్రమే కాదు, అది మా ప్రభుత్వ పాలనా వ్యవస్థకు ఒక గుండెకాయ లాంటిదని చెప్పారు. కొత్త టెక్నాలజీలను బాధ్యతాయుతంగా వాడుతూ, ప్రభుత్వాన్ని మరింత వేగంగా, స్మార్ట్‌గా, పారదర్శకంగా మార్చడమే మా లక్ష్యమని, ప్రజల చుట్టూనే పాలన తిరగాలన్నదే మా పాలసీ అని ఆయన స్పష్టం చేశారు.

ఈ డిజిటల్ విప్లవం 'మన మిత్ర' అనే వాట్సాప్-ఫస్ట్ సిటిజన్ సర్వీస్ ప్లాట్‌ఫామ్‌తో మొదలైంది. లి2025 జనవరిలో ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫామ్, ప్రస్తుతం 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 1,126 రకాల సేవలను అందిస్తోంది. ఇప్పటివరకు 58.2 లక్షల మంది ప్రజలు దీని ద్వారా సేవలు పొందగా, 3.42 కోట్లకు పైగా సర్వీస్ సెషన్స్ రికార్డయ్యాయి

ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా, రకరకాల వెబ్‌సైట్లు వెతుక్కోకుండా, మనకు బాగా అలవాటైన వాట్సాప్‌లోనే పనులన్నీ అయిపోయేలా ఇది ఒకే ఒక డిజిటల్ ఇంటర్‌ఫేస్‌గా పనిచేస్తోంది.

ఈ డిజిటల్ విప్లవంలో మరో ముఖ్యమైన అడుగు ప్రజల సమస్యల పరిష్కార వ్యవస్థలో కనిపిస్తుంది. దీనికోసం ప్రభుత్వం ూ×4ూ+ఽూ (ూ×-ూశీషవతీవస ూబఎశ్రీఱష +తీఱవఙఱఅషవ ఽవంతీవంఞ్రీ ూఎర్వఎ) అనే వ్యవస్థను తెచ్చింది. 2024 జూన్ నుండి పనిచేస్తున్న ఈ ప్లాట్‌ఫామ్‌లో ప్రజలు చాట్ చేస్తూ, టెక్స్ట్ మెసేజ్ ద్వారా గానీ, ఫోటోలు పంపించి గానీ, లేదా వాయిస్ మెసేజ్ ద్వారా గానీ తమ ఫిర్యాదులను రిజిస్టర్ చేయవచ్చు. ఇప్పటివరకు దీనికి 17.6 లక్షలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన సమస్య ఏ శాఖకు వెళ్లాలో రూటింగ్ చేయడం, డేటాను విశ్లేషించడం, ఆఫీసర్లు ఇచ్చే రిప్లై క్వాలిటీగా ఉందో లేదో చెక్ చేయడం మరియు సమస్యలు త్వరగా క్లియర్ కావడానికి స్టాండర్డ్ ప్రొసీజర్లను (ూఞూం) తయారు చేయడంలో ప్రస్తుతం ూ× సాయపడుతోంది.

*ఇక 'అవేర్' (ూఙఔూ=ఱ) ప్లాట్‌ఫామ్ అనేది రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త ఆవిష్కరణలలో ఒకటిగా నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 61 రకాల లైవ్ యూస్ కేసెస్‌తో నడుస్తున్న ఈ సిస్టమ్, వాతావరణం, భూగర్భ జలాలు, వ్యవసాయం, ప్రజారోగ్యం, గాలి నాణ్యత, విపత్తుల సమాచారాన్ని ఒకే చోటికి చేరుస్తుంది. దీనివల్ల ప్రభుత్వం సమస్య వచ్చాక స్పందించడం కాకుండా, రాకముందే అలర్ట్ అయ్యే అవకాశం ఉంటుంది. ఇందులో కొన్ని సేవలు ఏడాది పొడవునా రన్ అవుతుంటే, మరికొన్ని మాత్రం వ్యవసాయ సీజన్లలో, వర్షాకాలంలో, ఎమర్జెన్సీ సమయాల్లో యాక్టివేట్ అవుతూ అధికారులకు ముందే అలర్ట్స్ మరియు ప్రెడిక్టివ్ ఇంటెలిజెన్స్ అందిస్తాయి.*

ఈ ప్రజల ప్లాట్‌ఫామ్స్‌కు తోడుగా 'స్టేట్ డేటా లేక్' కూడా పనిచేస్తోంది. ఇది ప్రభుత్వంలోని అన్ని శాఖల సమాచారాన్ని ఒకే చోట చేర్చి, రియల్ టైమ్ అనలిటిక్స్ మరియు డేటా ఆధారిత నిర్ణయాలకు సాయపడుతుంది. ఇప్పటివరకు 41 ప్రభుత్వ శాఖలు, స్వయంప్రతిపత్తి సంస్థలకు చెందిన 55 డేటాబేస్‌లను ఇందులో కలిపారు. ఈ డేటా ఆధారంగా ూ× జరిపిన తనిఖీల్లో అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. దీని ద్వారా 17,547 పెన్షన్ అక్రమాలను కనిపెట్టారు, దీనివల్ల ప్రభుత్వానికి ఏడాదికి సుమారు ?84.22 కోట్ల డబ్బు ఆదా కానుంది. అలాగే మరణించిన 1.61 లక్షల మంది లబ్ధిదారుల పేర్లను రేషన్ కార్డుల నుంచి తొలగించారు, జగజ్జీవన్ జ్యోతి పథకం కింద అర్హత లేని దాదాపు 96,000 మందిని గుర్తించారు మరియు ఒకే పేరు మీద రెండుసార్లు ఇళ్లు మంజూరైన 1.28 లక్షల కేసులను రివ్యూ కోసం ఫ్లాగ్ చేశారు.

ఫీల్డ్‌లో ఉండే అధికారులకు హెల్ప్ అవ్వడానికి 'ూ× యాక్సిలరేషన్ ప్రాజెక్ట్' ద్వారా 98 ూ× యూస్ కేసెస్‌ను ఐడెంటిఫై చేయగా, అందులో 29 యూస్ కేసెస్ అప్పుడే రాష్ట్రవ్యాప్తంగా ప్రొడక్షన్‌లోకి వచ్చాయి. ఇవి హెల్త్, అగ్రికల్చర్, టాక్సేషన్, సర్వీస్ మరియు పోలీసింగ్ వంటి విభాగాల్లో వాడుతున్నారు. ముఖ్యంగా క్షయవ్యాధి వచ్చే రిస్క్‌ను ముందే ఊహించడం, పంటల తెగుళ్లను గుర్తించడం, జీఎస్టీ మోసాలను పట్టుకోవడం, సీసీటీవీ కెమెరా అనలిటిక్స్ వంటి వాటిల్లో ూ× సాయం తీసుకుంటున్నారు.

అలాగే అధికారుల నిర్ణయాల కోసం ఽ+ూ లెన్స్, రెవెన్యూ వన్, సింగిల్ సెర్చ్ బార్ వంటి ప్రత్యేక ప్లాట్‌ఫామ్స్ తెచ్చారు. ఇందులో ఽ+ూ లెన్స్ 28 శాఖలకు చెందిన 506 డిపార్ట్‌మెంటల్ వర్క్‌ఫ్లోలను కలిపి, అధికారులకు రియల్ టైమ్ డ్యాష్‌బోర్డులను అందిస్తోంది. రెవెన్యూ వన్ భూమి మరియు రెవెన్యూ రికార్డులను డిజిటల్ చేస్తుండగా, ప్రస్తుతం 19,000 మందికి పైగా రెవెన్యూ అధికారులు దీన్ని వాడుతున్నారు. అలాగే ప్రభుత్వ సమాచారం కోసం ఆఫీసర్లు వెతుక్కునేలా తెచ్చిన ూ× సెర్చ్ బార్ ద్వారా ఇప్పటివరకు 1.8 లక్షలకు పైగా ప్రశ్నలు సాల్వ్ అయ్యాయి.

ఏపీ ప్రభుత్వం తదుపరి లాంగ్ టర్మ్ విజన్ ఏంటంటే, సంక్షేమ పథకాలను ఒక వ్యక్తికి కాకుండా 'కుటుంబాన్ని' ఒక యూనిట్‌గా తీసుకుని అందించడం, దీనినే ప్రిసిషన్ గవర్నెన్స్ అంటారు. దీనికోసం ఖీదీమీ (ఖీఱఎఱశ్రీఎ దీవఅవటఱ్ మీఱఖఱస్త్రవఎవత్ ూఎర్వఎ) ను తీసుకురాబోతున్నారు. అన్ని శాఖల్లోని డేటాను కలిపి ఒకే ఒక 'యూనిఫైడ్ ఫ్యామిలీ డేటాబేస్' తయారు చేసి, కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థితిగతులను బట్టి ూ× ద్వారా ఒక 'వల్నరబిలిటీ స్కోర్' ఇస్తారు. దీనివల్ల నిజమైన అర్హులకు పథకాలు అందుతాయి.

*రాబోయే మూడేళ్ల రోడ్‌మ్యాప్‌లో అన్ని శాఖలకూ ూ×ని విస్తరించడం, 'ూ× లివింగ్ ల్యాబ్స్' ప్రారంభించడం, స్టేట్ డేటా లేక్‌ను మరింత పెద్దది చేయడం, ప్రజలందరి కోసం ఒకే ప్లాట్‌ఫామ్ గా 'ూ్రూ ూఅవ' ను లాంచ్ చేయడం వంటి లక్ష్యాలను పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ గనుక పూర్తి స్థాయిలో సక్సెస్ అయితే, కేవలం కంప్యూటర్లలో రికార్డులు దాచడమే కాకుండా, టెక్నాలజీతో ప్రభుత్వ తీరునే ఎలా మార్చవచ్చో చూపించడానికి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒక మోడల్‌గా నిలుస్తుంది.*

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com